సాక్షి
పశ్చిమగోదావరి
బుధవారం । 22 । ఫిబ్రవరి । 2023



మాతృభాషను ప్రేమిద్దాం

తాడేపల్లిగూడెం: మాతృభాషను ప్రేమిద్దామని నిట్ రిజిస్ట్రార్ దినేష్ పి.శంకరరెడ్డి అన్నారు. మంగళవారం నిట్‌లో మాతృభాషా దినోత్సవం నిర్వహించారు.



మద్ది అంజన్నకు ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం రూరల్: మద్ది ఆంజనేయ స్వామి క్షేత్రాన్ని మంగళవారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. తమలపాకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చిత్రలేఖనంలో ప్రతిభ



తణుకు అర్బన్: నెల్లూరులో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో తణుకు శ్రద్ధ మల్టీ కేంద్ర చిన్నారులు బంగారు పతకాలు సాధించినట్లు సంస్థ డైరెక్టర్ సీహెచ్‌వీఎస్ లక్ష్మి తెలిపారు.

న్యూస్‌రీల్

175 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యం



మీడియాతో మాట్లాడుతున్న వంక రవీంద్రనాథ్

తణుకు: శాసనమండలి నిర్ణయాలతో మరింత సమర్థవంతంగా పరిపాలన చేపట్టాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి వంక రవీంద్రనాథ్ పేర్కొన్నారు. మంగళవారం తణుకులోని ఆయన నివాసంలో మాట్లాడుతూ.. బీసీలకు పెద్ద పీట వేయడంతోపాటు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో అత్యధికంగా ఉన్న సామాజిక వర్గం కాపులకు న్యాయం చేసేలా ముఖ్యమంత్రి నిర్ణయాలు తీసుకున్నారన్నారు. 2024 ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో గెలుపొందేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలను అవినీతి లేకుండా అమలు చేస్తున్నారని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడంద్వారానే కుటుంబం తద్వారా ప్రాంతం, రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, తణుకు మండల పరిషత్ అధ్యక్షులు రుద్రా ధనరాజు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.1.68 కోట్లు



హుండీల నగదు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయ హుండీల నగదు లెక్కింపు స్థానిక ప్రమోద కల్యాణ మండపంలో మంగళవారం జరిగింది. లెక్కింపులో శ్రీవారికి విశేష ఆదాయం సమకూరింది. గత 19 రోజులకు నగదు రూపేణా స్వామికి రూ. 1,68,56,159 ఆదాయం లభించినట్టు ఆలయ ఈఓ వేంద్ర త్రినాథరావు తెలిపారు. కానుకల రూపేణా భక్తులు సమర్పించిన 198 గ్రాముల బంగారం, 4.230 కేజీల వెండితో పాటు, అధికంగా విదేశీ కరెన్సీ లభించిందన్నారు. లెక్కింపులోకి రాని పాత రూ. 1,000, రూ. 500 నోట్లు ద్వారా రూ. 12,500 లభించినట్టు చెప్పారు.

శివయ్యకు శ్రీపుష్ప యాగోత్సవం



విశేష పుష్పాలంకారాల్లో శివదేవుడు

ద్వారకాతిరుమల: క్షేత్రపాలకుడిగా విరాజిల్లుతోన్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం జరిగిన విశేష కార్యక్రమాలతో స్వామివారి కల్యాణ మహోత్సవాలు ముగిశాయి. ఉదయం ఆలయాన్ని వివిధ రకాల సుగంధ భరిత పుష్పమాలికలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం గర్భాలయంలో కొలువైన శివదేవుడికి అర్చకులు విశేష అభిషేకాలు జరిపారు. ఆ తరువాత అమ్మవార్లకు కుంకుమార్చన నిర్వహించారు. రాత్రి అర్చకులు వేద మంత్రోచ్ఛరణలు, డోలు, సన్నాయి వాయిద్యాలు, భక్తుల శివనామస్మరణల నడుమ ద్వాదశ కోవెల ప్రదక్షిణలను అట్టహాసంగా జరిపారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు శ్రీపుష్ప యాగోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు.

నిబంధనల మేరకు ప్రాక్టికల్స్ నిర్వహించాలి



ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమీక్ష

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఇంటర్ బోర్డు నిబంధనలకు లోబడి జనరల్ విద్యార్థుల ప్రయోగ పరీక్షలు నిర్వహించాలని ప్రయోగ పరీక్షల ఎగ్జామినర్లకు బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి కే.చంద్రశేఖరబాబు సూచించారు. మంగళవారం స్థానిక సెయింట్ థెరిస్సా జూనియర్ కళాశాలలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టు లెక్చరర్లకు, ఎగ్జామినర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులపై ఏవిధమైన ఒత్తిడి లేకుండా ప్రయోగ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయని చెప్పారు.

బీసీలకు అగ్రతాంబూలం

- శాసనమండలిలో 61 శాతం సీట్లు బీసీలకే
- ఉమ్మడి జిల్లాలో రెండు స్థానాలు బీసీలకే
- సముచిత స్థానం కల్పించారంటూ హర్షం







ఎమ్మెల్సీ అభ్యర్థులు
కవురు శ్రీనివాస్, జయమంగళ వెంకటరమణ

ఏలూరు (టూటౌన్): బీసీ వర్గాల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అంటూ బీసీ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర చరిత్రలో ఇంత వరకూ ఎవరూ చేయని విధంగా శాసన మండలికి అత్యధిక శాతం బీసీలను పంపించడం ద్వారా విప్లవం తీసుకువచ్చారంటూ జేజేలు పలుకుతున్నారు. ఇటీవల స్థానిక సంస్థలు, ఎమ్మెల్యే, గవర్నర్ కోటాలో మొత్తం 18 మంది ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించగా వారిలో 11 మంది బీసీలే. మొత్తం స్థానాల్లో 61 శాతం బీసీలకు కట్టబెట్టడం ద్వారా సీఎం వైఎస్ జగన్ తన నిబద్ధత చాటుకున్నారని కితాబిస్తున్నారు. బీసీలకు పదవులను కట్టబెట్టి సామాజిక న్యాయానికి తెరదీసిన వైఎస్ జగన్ దేశ చరిత్రలోనే నిలిచి పోతారంటూ బీసీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా బీసీలకు అత్యధిక పదవులను కట్టబెట్టడం ద్వారా సీఎం వైఎస్ జగన్ కొత్త చరిత్ర సృష్టించారని బీసీ సంఘాల నాయకులు కొనియాడుతున్నారు. తాజాగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి ముగ్గురికి ఎమ్మెల్సీ సీట్లు కేటాయించగా వారిలో ఇద్దరు బీసీలే. పశ్చిమగోదావరి జిల్లా నుంచి జెడ్పీ ఛైర్మన్ కవురు శ్రీనివాస్‌కు స్థానిక సంస్థల కోటాలో, ఏలూరు జిల్లా నుంచి జయమంగళ వెంకటరమణకు ఎమ్మెల్యేల కోటాలో సీట్లు కేటాయించడం ద్వారా సీఎం జగన్ మరోసారి బీసీల పక్షపాతిగా ముద్ర వేసుకున్నారని చెబుతున్నారు.

బీసీలను ఓటు బ్యాంకుగా చూసిన టీడీపీ

టీడీపీకి బీసీలే బ్యాక్ బోన్ అంటూ మాటలు చెప్పి కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే తమను వాడుకుని వదిలేశారంటూ బీసీ నాయకులు చెబుతున్నారు. ఈ కారణంతో బీసీలు క్రమంగా టీడీపీకి దూరం అవుతూ వచ్చారు. గత ఎన్నికల్లో బీసీలు అత్యధికంగా వైఎస్సార్‌సీపీ వెంట నడిచారు. ఎన్నికలకు ముందు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏలూరులో బీసీ గర్జన నిర్వహించి తాము అధికారంలోకి వస్తే బీసీలకు సామాజిక న్యాయం చేస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చారు. దానిని నిలబెట్టుకుంటూ బీసీలకు అగ్రతాంబూలం ఇస్తున్నారు. బీసీలు అంటే కేవలం బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు బ్యాక్ బోన్ అనే విధంగా సీఎం వైఎస్ జగన్ అక్కున చేర్చుకున్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

హర్షణీయం



ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వడం హర్షణీయం. ఇప్పటికే రాష్ట్రంలోని బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్న సీఎం వైఎస్ జగన్ బీసీల పక్షపాతి అని నిరూపించుకున్నారు. మొత్తం 18 ఎమ్మెల్సీ స్థానాల్లో 11 స్థానాలు బీసీలకు ఇవ్వడం ద్వారా సీఎం తన వైఖరిని స్పష్టం చేశారు. బీసీలంతా ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారు.

లక్కోజు రాజగోపాలాచారి,
అధ్యక్షుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం

సామాజిక న్యాయానికి పెద్ద పీట



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరోసారి సామాజిక న్యాయానికి పెద్ద పీట వేశారు. స్థానిక సంస్థలు, ఎమ్మెల్యే, గవర్నర్ కోటాలోని ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం గొప్ప విషయం. మొత్తం 18 స్థానాల్లో 14 స్థానాలు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కేటాయించడం ద్వారా సీఎం వైఎస్ జగన్ బడుగు, బలహీన వర్గాలను అక్కున చేర్చుకున్నారు.

– డీవీ రామాంజనేయులు,
రీజనల్ కో–ఆర్డినేటర్, వైఎస్సార్సీపీ లీగల్ సెల్

దేశ చరిత్రలోనే రికార్డు



ఎమెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి ముగ్గురికి అవకాశం కల్పించగా.. దానిలో రెండు బీసీలకు ఇవ్వడం గర్వకారణం. శాసనమండలికి ఒకేసారి ఇంత మంది బీసీలను పంపడం ద్వారా ఆయన దేశ చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ ఈ విధమైన కేటాయింపులు జరగలేదు. బీసీలను అక్కున చేర్చుకున్న ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుంది.

– చిలకలపల్లి కట్లయ్య, రజక సంఘం
అధ్యక్షుడు, ఉమ్మడి పశ్చిమగోదావరి

రాష్ట్రంలో బీసీ విప్లవం



వైఎస్ జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ బీసీల విప్లవం తీసుకువస్తున్నారు. గతంలో రాజ్యసభ సీట్లలో 50 శాతం బీసీలకు కేటాయించడం, తాజాగా ఎమ్మెల్సీ స్థానాల్లో 61 శాతం బీసీలకు ఇవ్వడం ద్వారా ముఖ్యమంత్రి సామాజిక న్యాయానికి పెద్ద పీట వేశారు. రాష్ట్ర చరిత్రలో ఇంతమంది బీసీలను శాసన మండలికి పంపడం ఇదే మొదటిసారి.

– ఉక్కుసూరి గోపాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు,
అఖిల భారత యాదవ సంఘం

ఫలించిన 32 ఏళ్ల పోరాటం



దస్తావేజులను శేషగిరిరావుకు
అందచేస్తున్న న్యాయమూర్తి ప్రకాష్

తాడేపల్లిగూడెం అర్బన్: ఒక భూమికి సంబంధించిన కేసులో బాధితుడు దాదాపు 32 ఏళ్ల తర్వాత విజయం సాధించారు. ఉంగుటూరు మండలం నారాయణపురానికి చెందిన అప్పసాని శేషగిరిరావు 1990లో తాడేపల్లిగూడెం మండలం పడాలకు చెందిన మహాదేవపట్టపు సుబ్బారావుకు చెందిన కొంత భూమిని కొనుగోలు చేశారు. అప్పుడు శేషగిరిరావు వయసు దాదాపు 67 ఏళ్లు.. శేషగిరిరావు కొనుగోలుకు సంబంధించి నగదును సుబ్బారావుకు అందచేశారు. నగదును తీసుకున్న సుబ్బారావు శేషగిరిరావు పేరిట భూమి రిజిస్ట్రేషన్‌కు నిరాకరించాడు. దీంతో శేషగిరిరావు 1990లో తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో కేసు వేశారు. భూమి కొనుగోలుకు సంబంధించిన నగదును వడ్డీతో సహా శేషగిరిరావుకు ఇవ్వాలని సుబ్బారావును కోర్టు ఆదేశించింది. నగదు చెల్లించేందుకు నిరాకరిస్తూ సుబ్బారావు హైకోర్టులో కేసు దాఖలు చేశారు. ఆస్తి క్రయ దస్తావేజును రిజిస్ట్రేషన్ చేయించి శేషగిరిరావుకు అప్పగించాలని హైకోర్టు సుబ్బారావును ఆదేశించింది. ఆ తీర్పుపై సుబ్బారావు సుప్రీంకోర్టుకు వెళ్లారు. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ శేషగిరిరావుకు భూమిని అందచేయాలంటూ కేసును సుప్రీంకోర్టు తిరిగి హైకోర్టుకు పంపింది. హైకోర్టు ఆదేశాల మేరకు స్థిరాస్తి రిజిస్ట్రేషన్ చేయించి శేషగిరిరావుకు ఇవ్వాలని తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి సుబ్బారావుకు నోటీసులిచ్చారు. సుబ్బారావు స్పందించకపోవడంతో సీనియర్ సివిల్ జడ్జి ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో భూమిని శేషగిరిరావు పేరిట రిజిస్ట్రేషన్ చేసి పత్రాలను అప్పగించారు. వందేళ్లకు చేరువవుతున్నవేళ న్యాయం పొందానని శేషగిరిరావు సంతోషం వ్యక్తం చేశారు.

నేడు వంక, కవురు నామినేషన్లు

- స్థానిక సంస్థల కోటాలో ఇంతవరకు ఒక్క నామినేషన్ దాఖలు
- పోటీకి సంబంధించి టీడీపీలో రాని స్పష్టత



నామినేషన్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

సాక్షి ప్రతినిధి, ఏలూరు: స్థానిక సంస్థల కోటా నుంచి శాసనమండలి సభ్యుల నామినేషన్ల పర్వం బుధవారం కీలక ఘట్టానికి చేరుకుంది. అధికార వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల్ని ఇప్పటికే ప్రకటించగా ప్రతిపక్ష టీడీపీలో పోటీపై ఇంకా స్పష్టత రాలేదు. 85 శాతానికి పైగా స్థానిక సంస్థల స్థానాలకు వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకోవడంతో ఇద్దరు ఎమ్మెల్సీల గెలుపు లాంఛనం కానుంది. బుధవారం పార్టీ అభ్యర్థులు వంక రవీంద్రనాథ్, కవురు శ్రీనివాస్‌లు నామినేషన్ దాఖలు చేయనున్నారు.

27 వరకూ ఉపసంహరణకు గడువు

గురువారంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగియనుంది. అధికార పార్టీ సామాజిక సమీకరణాలకు పెద్దపీట వేస్తూ జిల్లాలో కీలక సామాజిక వర్గంగా ఉన్న బీసీ, కాపు వర్గాలకు చెందిన నేతల్ని ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపిక చేశారు. అభ్యర్థుల ఎంపికపై రెండు సామాజిక వర్గాల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. ఈ నెల 16 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఇంతవరకు స్వతంత్ర అభ్యర్థిగా పాలకొల్లుకు చెందిన నల్లి రాజేష్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. అధికార వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా ఎంఎస్ఎంఈ ఛైర్మన్ వంకా రవీంద్రనాథ్, జెడ్పీ ఛైర్మన్ కవురు శ్రీనివాస్ బుధవారం మధ్యాహ్నం ఏలూరులోని కలెక్టరేట్‌లో నామినేషన్ పత్రాలు సమర్పించనున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు రెండు నియోజకవర్గాల నుంచి భారీ ర్యాలీ ఏర్పాటు చేశాయి. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు నామినేషన్ ప్రక్రియలో పాల్గొంటారు. 24న నామినేషన్లు పరిశీలిస్తారు. 27 వరకు ఉపసంహరణ గడువు విధించారు.

ఐదు పోలింగ్ బూత్‌ల ఏర్పాటు

వచ్చే నెల 13న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఐదు డివిజన్లల్లో ఏర్పాటు చేసిన ఐదు పోలింగ్ బూత్‌ల్లో 1105 మంది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 48 మంది జడ్పీటీసీలు, 856 మంది ఎంపీటీసీలు, 180 మంది కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, 21 మంది ఎక్స్‌అఫీషియో సభ్యులు, 15 మంది శాసనసభ్యులు, ఇద్దరు ఎంపీలు, నలుగురు శాసనమండలి సభ్యులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 13న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్‌ప్రక్రియ, 16న కౌంటింగ్ నిర్వహించి విజేతలకు డిక్లరేషన్ అందచేయనున్నారు. ప్రధాన ప్రతిపక్షం పోటీలో లేకపోతే ఎన్నిక లాంఛనం కానుంది.

• గడపగడపకు సంక్షేమం



పెనుగొండ: మండలంలోని రామన్నపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వంలో సంక్షేమాన్ని వివరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

సీఎం జగన్ బీసీల పక్షపాతి

భీమవరం(ప్రకాశం చౌక్): బీసీలకు తన పాలనలో అన్నింటా సామాజిక న్యాయం చేసి బీసీల పక్షపాతిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడే యుగంధర్ అన్నారు. బీసీలు అంటే బ్యాక్ బోన్ అనే విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి చేశారన్నారు. అన్నింటా పూర్తి న్యాయం చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఎమ్మెల్సీ సీట్ల కేటాయింపులో బీసీలకు 11 మందికి అవకాశం కల్పించి రికార్డు సృష్టించారన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్‌కు 260 మంది గైర్హాజరు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఇంటర్ పరీక్షల్లో భాగంగా మంగళవారం జరిగిన ప్రాక్టికల్స్‌లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా మొత్తం 2316 మంది హాజరు కావాల్సి ఉండగా 260 మంది గైర్హాజరయ్యారు. ఉదయం జరిగిన పరీక్షకు 1195 మందికి 1020 మంది హాజరు కాగా 175 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 1121 మందికి 1036 మంది హాజరు కాగా 85 మంది గైర్హాజరయ్యారు.

ఇరిగేషన్ గట్టు ఏర్పాటు

దెందులూరు: రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు మండలంలోని గంగన్నగూడెం గ్రామంలో ఇరిగేషన్ గట్టు ఏర్పాటు ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య, ఎస్ఐ ఐ.వీర్రాజు సహకారంతో మండల సర్వేయర్ మండలంలోని గ్రామ సర్వేయర్లు ఇరిగేషన్ స్థలం మ్యాప్ ప్రకారం గుర్తింపు ప్రక్రియ నిర్ధారించారు. గట్టు ఏర్పాటు ప్రక్రియ జరుగుతుండటంతో ఇరిగేషన్ డివిజనల్ ఇంజనీర్ అర్జున్ ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులను పర్యవేక్షించారు.

రబీని గట్టెక్కించేందుకు చర్యలు

వంతుల వారీగా నీటిని వాడుకోవాలి : కలెక్టర్ ప్రశాంతి



కలిసిపూడిలో ఈ క్రాప్ వివరాలు అడుగుతున్న కలెక్టర్

ఆకివీడు: ప్రతీ నీటి చుక్కనూ ఒడిసి పట్టి రబీ సాగును విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ పీ.ప్రశాంతి పిలుపునిచ్చారు. మండలంలోని గుమ్ములూరు గ్రామంలో ఈ–క్రాప్, ఈకేవైసీ నమోదును మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోదావరిలో నీటి మట్టం అంతంత మాత్రంగానే ఉందన్నారు. రబీ సాగుకు వంతులవారీ నీటిని సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. శివారు ప్రాంతాలకు సాగు నీటి సరఫరాకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖ అధికారుల్ని ఆదేశించామన్నారు. డ్రెయిన్లలో అడ్డు కట్టలు వేసి అవసరమైన నీటిని వినియోగించుకునేలా కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. వంతుల వారీ నీటి సరఫరాపై సంబంధిత అధికారుల్ని ఆరా తీశారు. ఈ నెల 25లోపు ఈకేవైసీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ–క్రాప్ నమోదు పారదర్శకంగా జరిగిందన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ సాగులో మెళకువలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని వ్యవసాయాధికారులకు కలెక్టర్ సూచించారు. కాళ్ళ మండలంలోని దొడ్డనపూడి గ్రామంలో సర్వే నెంబర్ 59–1లోని వరి చేలను మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు సాగు నీటి ఇబ్బందులను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. వంతులవారీ విధానంపై రైతులకు అవగాహన కల్పించి, నీటి వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జేడీ వెంకటేశ్వరరావు, వ్యవసాయాధికారులు, తహసీల్దార్ టీ.ఏ.కృష్ణారావు, ఆర్ఐ రాఘవమూర్తిరాజు, ఏఓ పీహెచ్.జయవాసుకి పాల్గొన్నారు.

25 లోపు ఈ–క్రాప్ పూర్తి చేయాలి

ఉండి: ఈ నెల 25లోగా ఈ క్రాఫ్ నమోదు కార్యక్రమాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని కలెక్టర్ పీ.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉండి మండలం కలిసిపూడిలో ఈ క్రాప్ నమోదు, ఈకేవైసీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదులో ప్రతీ ఒక్క రైతు వరిసాగును సక్రమంగా నమోదు చేయాలన్నారు. రైతుల ఉత్పాదక సామర్థ్యం, ఆర్థికాభివృద్ధి సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం అర్హులైన రైతులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ క్రాప్ నమోదు, ఈకేవైసీ నమోదుపై గ్రామాల్లో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఈకేవైసీ, ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతులను ఆరా తీశారు. వంతుల వారీ విధానంలో ఆయా గ్రామాల పరిధిలో సాగునీరందిస్తున్న వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఏడిఏ కేఎస్ఎస్ శ్రీనివాసరావు, ఏఓ బీ సంధ్య, ఆర్బీకే అధికారులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి బాసటగా..

తల్లిని చూడని కొడుకు, కోడలికి జైలు శిక్ష



తీర్పు చెబుతున్న సబ్ కలెక్టర్ సూర్యతేజ

నరసాపురం: నవమాసాలు కనిపెంచిన తల్లిని భారమనుకున్నాడు ఆ ప్రబుద్ధుడు. వయోభారంతో ఇబ్బంది పడుతున్న ఆమె బాగోగులు పట్టించుకోకపోవడంతో ఆ వృద్ధురాలు సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ కోర్టును ఆశ్రయించింది. బాధ్యత మరిచి నిర్దయగా ప్రవర్తించిన కొడుకు, కోడలిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కొడుకు, కోడలు తనను పట్టించుకోవడం లేదని న్యాయం చేయాలని నర్సాపురం పట్టణానికి చెందిన పుల్లారి నాగమణి సీనియర్ సిటిజన్ సంక్షేమ ట్రిబ్యునల్ కోర్టు ఛైర్మన్, నరసాపురం సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజకు ఫిర్యాదు చేసింది. మంగళవారం సబ్‌కలెక్టర్ తన కార్యాలయంలో ప్రత్యేక ట్రిబ్యునల్ కోర్టును నిర్వహించి తీర్పు ప్రకటించారు. తల్లిని చూడకుండా ఆమె ఇంటిలోనే ఉంటున్న కొడుకు, కోడలిని ఇల్లు ఖాళీ చేయాలని ఆదేశించారు. ఆ ఇంటి ద్వారా వచ్చే ఇద్దె ఇకపై తల్లికి మాత్రమే చెందాలని తీర్పునిచ్చారు. తల్లి ఆలనాపాలనా చూడకుండా దుర్మార్గంగా వ్యవహరించిన కొడుకు, కోడలికి రెండు వారాల జైలు శిక్ష విధించారు. చాలా కాలం తరువాత సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ కోర్టు జైలు శిక్ష విధించడం ఇదే ప్రథమం. దీంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ సూర్యతేజ మాట్లాడుతూ వయోవృద్ధుల హక్కులకు భంగం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆక్వా జోన్ గుర్తింపులో తప్పు చేస్తే చర్యలు

కలెక్టర్

సాక్షి, భీమవరం: ఆక్వా జోన్ గుర్తింపునకు చేపట్టిన సర్వేలో తప్పుగా నమోదు చేస్తే చర్యలు తప్పవని సంబంధిత శాఖాధికారులను కలెక్టర్ పి.ప్రశాంతి హెచ్చరించారు. మంగళవారం భీమవరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆక్వాజోన్ గుర్తింపుపై సమీక్ష సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆక్వా జోన్ పరిధిలోనికి రాని భూములను ఆక్వాగా గుర్తించి తప్పుగా నమోదు చేస్తే సంబంధిత భూముల పంటలకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని రైతులు కోల్పోతారన్నారు. సర్వేలో ఆక్వా సాగు భూములతో పాటు, సాగుకు అనుకూలమైన భూములను కూడా గుర్తించి నివేదిక తయారుచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆయా భూమిని ఏ పంటకు వినియోగిస్తున్నారో దానిని మాత్రమే నమోదు చేయాలన్నారు. సర్వే నివేదికను ఉద్యానవన, వ్యవసాయ, నీటి వనరుల శాఖల భూముల డేటాతో సరిచూసుకున్న తర్వాతే డీఎల్ఏసీ సమావేశంలో ఆమోదానికి పెట్టాలని కలెక్టర్ ప్రశాంతి సూచించారు. ఉప్పుటేరు, నదీ పరివాహక ప్రాంతాలు, మడ బెల్టు, సాగు భూములు సమీపంలో, కొల్లేరు ఐదవ కాంటూరు పరిధిలోని భూములను జాగ్రత్తగా సర్వే చేయాలని ఆదేశించారు. ఆక్వా జోన్ గుర్తింపు సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్ వై.సూర్య తేజ, ఇన్‌చార్జ్ మత్స్య శాఖ జిల్లా అధికారి బి.రాజ్ కుమార్, జిల్లా నీటి వనరుల అధికారి నాగార్జునరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రైలులో బంగారం బ్యాగ్ అపహరణ

స్థానిక పోలీస్‌స్టేషన్‌కు కేసు బదిలీ

సాక్షి, భీమవరం: గత ఏడాది రైలు ప్రయాణంలో బంగారం ఉన్న బ్యాగ్ అపహరణకు గురైందంటూ ఓ మహిళ రైల్వే పోలీసులకు అప్పట్లో ఫిర్యాదు చేయగా, ఈ కేసును రైల్వే పోలీసులు మంగళవారం స్థానిక పోలీసులకు బదిలీ చేశారు. ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణానికి చెందిన వి.వరప్రసాద్ కుమార్తె గత ఏడాది సెప్టెంబర్ 25న హైదరాబాద్ నుంచి రైలులో భీమవరం వచ్చింది. స్టేషన్ నుంచి బయటకు వస్తూ ఆమె తన బ్యాగ్ పోయినట్లు గుర్తించింది. వెంటనే రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసును బదిలీ చేయడంతో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. బ్యాగ్‌లో రూ.1.46 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, ఫోన్ ఉన్నట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది.

కొట్టి గాయపర్చాడని ఫిర్యాదు

పట్టణంలోని రైల్వే కాలనీలో తనను మరొక వ్యక్తి కొట్టి గాయపర్చాడని వి.సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ ఏఎస్‌ఐ రామకృష్ణ చెప్పారు.

బైక్‌ల చోరీలపై కేసుల నమోదు

సాక్షి, భీమవరం: పట్టణంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఇంటి ముందు పార్క్ చేసిన మోటారు సైకిళ్ల అపహరణకు గురైనట్లు మంగళవారం బాధితుల ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసినట్లు వన్‌టౌన్ ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు చెప్పారు. సుంకరపద్దయ్యవీధిలో గత ఏడాది నవంబర్ 5వ తేదీన డి.పైడిరాజు మోటారుసైకిల్, మారుతీనగర్‌లోని ఎన్.మావుళ్లుకు చెందిన మోటారు సైకిల్ అక్టోబర్ 16న గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారన్నారు. కేసులను దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎస్‌పీఎల్ క్రికెట్‌లో సత్తా చాటిన సీఆర్‌ఆర్

తొలిరోజు ఆరు జట్ల మధ్య రసవత్తర పోరు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వైస్ చాన్సలర్ నాగభూషణం, రిజిస్ట్రార్ డాక్టర్ రఘునాథన్



సీనియర్ విభాగంలో గెలుపొందిన ఏలూరు సీఆర్ రెడ్డి కళాశాల జట్టు

చేబ్రోలు (పొన్నూరు): సాక్షి ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) రీజనల్ స్థాయి జూనియర్స్, సీనియర్ పురుషుల క్రికెట్ పోటీలు గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మొదటి రోజు జరిగిన మూడు మ్యాచ్‌లలో ఆరు జట్ల మధ్య పోరు రసవత్తరంగా సాగింది. మొదటిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే దృఢ సంకల్పంతో ముందుకెళ్లాలన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమని, వీటిని సమానంగా తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక క్రీడపై మక్కువ పెంచుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులందరూ క్రీడా స్ఫూర్తితో మెలగాలని సూచించారు. క్రీడాకారులతో పరిచయ కార్యక్రమాల అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లను గుంటూరు జిల్లా సాక్షి బ్రాంచ్ మేనేజర్ టి.గోపి పర్యవేక్షించారు.

Regional Sponsor APMDC APMDC FOUNDATION

మొదటి మ్యాచ్‌లో కల్లం బోణీ..

రీజనల్ జూనియర్స్ విభాగంలో జరిగిన మొదటి మ్యాచ్ ఒంగోలు పేస్ డిప్లమో కాలేజీ, గుంటూరులోని కల్లం హరనాథరెడ్డి కాలేజ్ జట్ల మధ్య జరిగింది. కల్లం హరనాథరెడ్డి కళాశాల జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఒంగోలు పేస్ డిప్లమో కాలేజ్ నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 70 పరుగులు చేసింది. కల్లం హరనాథరెడ్డి కాలేజ్ బౌలర్ అవినాష్ 2 వికెట్లతో రాణించారు. అనంతరం 71 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన కల్లం హరనాథరెడ్డి కాలేజ్ 9.2 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 72 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నందు ఎంపికయ్యారు. నందు బ్యాటింగ్‌లో 21 (3 ఫోర్లు, 1 సిక్స్) పరుగులతో రాణించారు. బౌలర్లలో ఎంఎస్ బాలాజీ 2 వికెట్లతో సత్తా చాటారు.

SPL SAKSHI PREMIER LEAGUE

ఉత్కంఠ పోరులో ఎన్ఆర్ఐ విజయకేతనం

రెండో మ్యాచ్ ఉమ్మడి కృష్ణా ఎన్ఆర్ఐ జూనియర్ కాలేజ్, నెల్లూరు వివేకానంద జూనియర్ కాలేజ్ జట్ల మధ్య ఉత్కంఠగా సాగింది. ఆద్యంతం మ్యాచ్ నువ్వా.. నేనా అన్నట్లు నడిచింది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 61 పరుగులు చేసింది. బ్యాట్స్‌మెన్ ఇక్తాన్ సింగ్ 19 పరుగులు, ఎం.రూపేష్ 17 పరుగులతో రాణించారు. బౌలర్లలో ఎస్‌కే వారీషా రెండు వికెట్లు తీశారు. అనంతరం 62 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన వివేకానంద జూనియర్ కళాశాల జట్టు 9.5 ఓవర్లలో 50 పరుగలకు ఆలౌటై 11 పరుగుల తేడాతో ఓటమి చెందింది. ఎన్ఆర్ఐ బౌలర్ ఎస్‌కే జాఫర్ 4 వికెట్లతో రాణించి మ్యాన్ ఆఫ ద మ్యాచ్‌గా నిలిచారు.

సీఆర్‌రెడ్డి ఘన విజయం

రీజనల్ సీనియర్స్ విభాగంలో జరిగిన మొదటి మ్యాచ్ ఏలూరులోని సీఆర్‌రెడ్డి, ఒంగోలులోని పేస్ ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య ఏకపక్షంగా సాగింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఏలూరు సీఆర్‌రెడ్డి కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 69 పరుగులు చేసింది. సీఆర్‌రెడ్డి బ్యాట్స్‌మెన్‌లలో వి.గగన్ కుమార్ 20 పరుగులు, కె.నాగవెంకట్ 20 పరుగులతో రాణించారు. పేస్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు బౌలర్లలో కె.సాయి కుమార్ 2 వికెట్లతో సత్తా చాటారు. అనంతరం 70 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పేస్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు 8.5 ఓవర్లలో 27 పరుగులకు ఆలౌటై 43 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. సీఆర్‌రెడ్డి బౌలర్లలో ఎ.నిఖిల్ 4 వికెట్లతో రాణించి మ్యాన్ ఆఫ ద మ్యాచ్‌గా నిలిచారు. బుధవారం కూడా మ్యాచ్‌లు కొనసాగనున్నాయి.

SAKSHI SAKSHI DIGITAL MEDIA GROUP



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ నిఖిల్

నేడు జరిగే మ్యాచ్‌లు ఇవే

- జూనియర్స్ విభాగంలో ఏలూరు సీఆర్ రెడ్డి పాలిటెక్నిక్ కళాశాల వర్సెస్ గుంటూరు కల్లం హరనాథరెడ్డి కళాశాల
- రీజనల్ సీనియర్స్ ఫైనల్ మ్యాచ్
- నెల్లూరు ఎన్‌బీకేఆర్ వర్సెస్ ఏలూరు సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల
- రీజనల్ జూనియర్స్ ఫైనల్ మ్యాచ్
- మొదటి మ్యాచ్ విజేత వర్సెస్ ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల జట్ల మధ్య

ఎమ్మెల్సీ స్థానానికి తొలి నామినేషన్ దాఖలు



ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేస్తున్న నల్లి రాజేష్

ఏలూరు(మెట్రో): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి మంగళవారం తొలి నామినేషన్ దాఖలైంది. స్వతంత్ర అభ్యర్థిగా పాలకొల్లుకు చెందిన నల్లి రాజేష్ ఏలూరు కలెక్టరేట్‌లోని జిల్లా జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.అరుణ్‌బాబుకు ఒక సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు. అసిస్టెంట్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా రెవెన్యూ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారి ఏవీఎస్ఎస్ మూర్తి పాల్గొన్నారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు నమోదు

తాడేపల్లిగూడెం రూరల్: అదనపు కట్నం కోసం వేధిస్తున్నారంటూ బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు రూరల్ ఎస్సై వీఎస్ వీరభద్రరావు మంగళవారం చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి. తాడేపల్లిగూడెం మండలం పుల్లాయగూడెం గ్రామానికి చెందిన మానే దివ్యకు, రావులపాలెం మండలం ఈతకోట గ్రామానికి చెందిన మానే రాజనారాయణతో 2022 జూన్ 9న వివాహమైంది. వివాహ సమయంలో రూ.4.60 లక్షలు నగదు, ఐదు కాసుల బంగారం ముట్టజెప్పారు. అయితే, ఇటీవల నుంచి భర్త రాజనారాయణ, అత్తమామలు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని బాధితురాలు దివ్య మంగళవారం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

తేనె కన్నా తీయనైనది తెలుగు



తెలుగుభాష విశిష్టతను విద్యార్థులకు వివరిస్తున్న కల్వకొలను గంగాధరరావు

నూజివీడు: ప్రతి జీవికి భావ వ్యక్తీకరణకు వాడే ఒక శబ్ద భాష ఒకటుంటుందని, అదే మాతృభాష అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని రిటైర్డ్ తెలుగు ఆచార్యులు కల్వకొలను గంగాధరరావు అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా స్థానిక ట్రిపుల్ ఐటీలోని స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన మాతృభాషా దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాతృభాష తెలుగు గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. తేనెకన్నా తీయనైనది తెలుగ భాష అని, తెలుగును ఇటాలియన్ ఈస్ట్‌గా కూడా పిలుస్తారన్నారు. మాతృభాషను అమ్మ దగ్గర నుంచే నేర్చుకోవడం జరుగుతుందన్నారు. ఎన్ని భాషలు నేర్చుకున్నప్పటికీ తెలుగును ఎంతమాత్రం మరిచిపోరాదన్నారు. పసిబిడ్డకు పంచే తల్లి లాలి మాటలు మదిలో చిరకాలం నిలిచి ఎన్నో భావాలకు పదాలను అందిస్తుందన్నారు. ఏభాషైనా ఆదరణ కోల్పోతే అంతరించి పోతుందని, అందుకే తెలుగును నిరంతరం మాట్లాడుతూ ఉండాలన్నారు. స్వరపేటిక, నాలుక, నాసిక, పెదవులకు పూర్తిస్థాయిలో పనికల్పించే పదునైన భాష తెలుగు అన్నారు. సాంకేతిక విప్లవంతో వచ్చి పడిన పరభాషా పదాలకు ప్రత్యామ్నాయ పదాలను తెలుగులోనే తెచ్చుకోవడానికి కృషి చేయాలన్నారు. డైరెక్టర్ ఆచార్య జీవీఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మాతృభాష గొప్పతనం మనకు అమ్మా అని పిలవడంలోనే తెలుస్తుందన్నారు. అవసరానికి ఎన్ని పరభాషలను నేర్చుకున్నప్పటికీ తెలుగు భాషను మరువకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రదీప్‌కుమార్, డీన్ అకడమిక్స్ లక్ష్మణరావు, తెలుగు శాఖాధిపతి కె.వి జయభాను, తెలుగు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలిక మృతిపై డీఎస్పీ విచారణ

నూజివీడు: చాట్రాయి మండలం సోమవరంలో రెండేళ్ల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన బాలిక కేసుకు సంబంధించి ఏలూరు ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ ఆదేశాల మేరకు పోలవరం డీఎస్పీ లతాకుమారి మంగళవారం విచారణ నిర్వహించారు. గ్రామంలో 2020 సంవత్సరం డిసెంబర్ 2న తిరుమలగిరి లావణ్య (11) అనే బాలిక ఇంట్లో అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకుని మృతి చెందింది. మరణానికి కొన్ని గంటల ముందు కూడా పనికి వెళ్లిన తల్లిదండ్రులతో ఫోన్‌లో చలాకీగా మాట్లాడిన బాలిక, వారు ఇంటికి వచ్చేసరికి చీరతో ఉరివేసుకున్నట్లుగా వేలాడుతూ విగత జీవిగా కనిపించింది. ఈ ఘటనపై అప్పట్లో చాట్రాయి పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అయితే ఇంతవరకు ఈ కేసు మిస్టరీ వీడలేదు. పోలీసుల విచారణ తీరుపై తొలి నుంచి బాలిక తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 21న బాలిక తల్లిదండ్రులు తిరుమలగిరి గోపి, పద్మ తమకు న్యాయం చేయాలంటూ ఏలూరు ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మకు స్పందన కార్యక్రమంలో అర్జీని అందజేశారు. దీంతో ఎస్పీ వెంటనే స్పందించి విచారణ చేసి నివేదికను అందించాలని పోలవరం డీఎస్పీ లతాకుమారిని ఆదేశించారు. ఈ నేపథ్యంలో డీఎస్పీ గ్రామంలో విచారణ చేశారు. బాలిక తల్లిదండ్రులతో పాటు చుట్టుపక్కల గృహాలకు చెందిన పలువురు నుంచి వివరాలు సేకరించారు. అలాగే గ్రామంలోని ఆర్ఎంపీ, అనుమానితులను, ప్రభుత్వ వైద్యుల నుంచి స్టేట్‌మెంట్‌లను రికార్డు చేశారు. దీనిపై నివేదికను జిల్లా ఉన్నతాధికారికి అందజేస్తానని డీఎస్పీ లతాకుమారి స్థానిక విలేకరులకు చెప్పారు.


115 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

బుట్టాయగూడెం (జీలుగుమిల్లి): రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఐసర్ వ్యాన్‌లో తరలిస్తున్నారనే సమాచారంతో మంగళవారం జీలుగుమిల్లి మండలం దర్భగూడెం రేషన్ దుకాణంపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యాన్ని తరలించేందుకు సిద్ధంగా ఉన్న లారీని సీజ్ చేసి అందులో ఉన్న 115 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ సీఐ శివరామకృష్ణ చెప్పారు. గిరిజన కార్పొరేషన్ రేషన్ డీలర్ ఆధ్వర్యంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. డీలర్‌తోపాటు మరొక నలుగురిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో సివిల్‌సప్లై డీటీ శ్రీనివాసరావు, వీఆర్‌ఓ లాల్ పాషా పాల్గొన్నారు.

సొంతింటి కలకు డ్వాక్రా సాయం

- గృహ లబ్ధిదారులకు అదనపు ప్రయోజనం
- స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.35 వేల రుణం

ఇరగవరం: సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు వైఎస్సార్ సీపీ డ్వాక్రా మహిళలకు సాయం అందించడం జరుగుతుంది. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. దేశ చరిత్రలో తొలిసారిగా లక్షలాది మందికి ఇళ్ల స్థలాలు మంజురు చేసి వైఎస్సార్ జగనన్న కాలనీలుగా లే అవుట్లను తీర్చిదిద్దింది. అక్కడితో అగకుండా ఇళ్ల నిర్మాణలకు అవసరమైన వనరులను సమకురుస్తుంది. లబ్ధిదారుల సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కారిస్తూ లబ్ధిదారులకు అండగా నిలుస్తుంది. ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో ఇంకా నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులకు ప్రభుత్వం బాసాటగా నిలుస్తుంది. ముందోస్తు సాయం అందిస్తుంది. అంతేగాకుండా వివిధ దశల్లో


అయినపర్రు గ్రామంలో నిర్మిస్తున్నా జగనన్నకాలనీ

నిర్మాణలు పూర్తి చేసిన వారికి బిల్లులు సకాలంలో చెల్లిస్తుంది. స్వయం సహయక సంఘల్లోని మహిళలకు రూ.35 వేల అదనపు సాయం అందిస్తుంది. ఇప్పటికే ఇరగవరం మండలంలో 2,028 మంది లబ్ధిదారులకు ఒకొక్కరికి రూ.35 వేలు చొప్పున 7 కోట్ల 9 లక్షల 80 వేల రూపాయలు రుణం బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగింది. ఇరగవరం మండలంలో 2,137 ఇళ్ల మంజురు కాగా వాటి నిర్మాణలు వివిధ దశల్లో ఉన్నాయి. ఇళ్ల నిర్మాణలు పూర్తి చేయడమే లక్ష్యంగా రూ.35 వేల వరకు పావలా వడ్డీ రుణాలు మంజురు చేస్తున్నారు. దీనిపై ఆరు శాతం వడ్డీ రాయితీ ప్రభుత్వమే భరిస్తుంది. ఇచ్చే రుణాన్ని 36 సులభ వాయిదాల్లో చెల్లించే వెసులుబాటు కలిప్పించారు. దీనిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టడంతో మెప్మా, డీఆర్ డీఏ అధికారులు బ్యాంకర్లుతో మాట్లడి రుణాలు సకాలంలో మంజురు చేస్తున్నారు. ప్రస్తుతం ఒకోక్క లబ్ధిదారుడు ఇంటి నిర్మాణలకు 1.80 లక్షలు చొప్పున మంజురు చేస్తుంది. లబ్ధిదారు ఇళ్ల నిర్మాణలు ప్రారంభించి మెటిరియల్ సమకుర్చుకుంటే 15 వేలు, భేస్‌మెంట్ పూర్తి చేస్తే మెటిరియల్‌లో మరో 10 వేలు, గతంలో పునాది పూర్తి వేస్తేనే 70 వేలు అందించే వారు ప్రస్తుతం ముందుగా నిధులు కేటాయించడం వల్ల లబ్ధిదారులకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. రాయితీపై మెటీరియల్‌తో పాటు గృహ నిర్మాణలు పూర్తి చేసేందుకు 90 సిమెంట్ బస్తాలను అందజేస్తున్నారు. ఈ సొమ్ములోనే అర టన్ను ఐరన్ కూడా సరఫరా చేస్తున్నారు. అలాగే 20 టన్నుల ఇసుకను ఉచితంగా అందజేస్తోంది.

అదనపు సాయంతో ఇళ్లను పూర్తి చేశాం



జగనన్న గృహ లబ్ధిదారులకు హౌసింగ్ నుంచి వచ్చే బిల్లులతో పాటు బ్యాంకుల ద్వారా రూ. 35 వేలు రుణం ఇవ్వడంతో గృహ నిర్మాణం పూర్తి చేసేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. హౌసింగ్ బిల్లులు కూడా సకాలంలోనే బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వల్ల సొంతింటి కల నెరవెరుతుంది. లేకపోతే ఇల్లు కట్టుకోవాడనికి అప్పులు చేసే పరిస్థితి ఉండేది.

– సత్తి వెంకట రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా రైతు కార్యదర్శి, అయినపర్రు

సకాలంలో బిల్లులు చెల్లించేలా...



ప్రస్తుతం ఇళ్ల నిర్మాణాల్లో జాప్యం లేకుండా, ఆర్థికంగా మహిళలు నలిగిపోకుండా గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేస్తుంది. గృహలు నిర్మించుకునే లబ్ధిదారులు స్థానికంగా ఉన్నా డ్వాక్రా మండలంలో 2028 మందికి 7 కోట్ల 9 లక్షల 80 వేలు రుణలు ఇవ్వడం జరిగింది. సిఏలను సంప్రదిస్తే వేంటనే రూ.35 వేలు రుణం అందేలా చేస్తారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే నన్ను సంప్రదించండి.

– టి పుష్పవతి, వైఎస్సార్ కెపి, ఏపీఎం ఇరగవరం

క్లుప్తంగా

తపాలా మహామేళాను సద్వినియోగం చేసుకోండి

తాడేపల్లిగూడెం: తపాలశాఖ అందిస్తున్న వివిధ బీమా, పొదుపు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తాడేపల్లిగూడెం పోస్టల్ సూపరింటెండెంటు సి.వి.రామిరెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం వివరాలను మీడియాకు తెలియచేశారు. పోస్టల్ శాఖ ఫిబ్రవరి 20 నుంచి 24వ తేదీ వరకు తపాలాఖాతా మేళాను నిర్వహిస్తుందన్నారు. పొదుపు పథకాల వడ్డీరేట్లను ఇటీవల కేంద్రం పెంచిందన్నారు. రికరింగ్ డిపాజిట్లు, నెలవారీ ఆధాయ పథకం, సుకన్యసమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంటు ఫండ్, జాతీయ పొదుపు పథకాలు, కిసాన్ వికాస పత్రాలు, సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ పథకాలు ప్రజలకు ఆర్థికంగా ప్రయోజనాలు చేకూరుస్తున్నాయన్నారు. కేవలం 399 రూపాయలకు పది లక్షల రూపాయల ప్రమాద బీమా పథకం, తపాలశాఖ అందిస్తుందన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ


మునిసిపల్ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు అందచేస్తున్న దాతలు

తాడేపల్లిగూడెం: కొటికలపూడి సుజాత జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు హరి తదితరులు మంగళవారం 35వ వార్డులోని మునిసిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదాంజలి, హెచ్‌ఎం.ఎస్.జవహర్, ఉపాధ్యాయిని పార్వతీదేవి తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ఉల్లాసం


సంస్కృతభాషా ప్రచారకులు లక్ష్మీనరసింహరావును సత్కరిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం: యోగాతోనే మానసిన ఉల్లాసం సాధ్యమని సంస్కృత భాషా ప్రచారకులు మైలవరపు లక్ష్మీ నరసింహరావు అన్నారు. తెలుగుసాహితీ సమాఖ్య సమావేశం సోమవారం రాత్రి మహతి స్కూల్‌లో అధ్యక్షుడు కోపల్లె శ్రీనివాసు అధ్యక్షతన జరిగింది. యోగవాసిష్ట వైభవం గురించి వివరించారు. రామాయణ అంతర్గతంగా చెప్పిన యోగసాధన అవసరం ఇప్పుడు ఉందని ప్రధాన వక్త అన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య పూర్వాధ్యక్షుడు, బాధ్యులు పాల్గొన్నారు.

కార్మికులకు సమగ్ర చట్టాలు చేయాలి

తాడేపల్లిగూడెం: అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర చట్టాలు చేయాలని మంగళవారం జరిగిన చింతపండు మార్కెట్ జట్టు వర్కర్సు యూనియన్ 30వ వార్షికోత్సవంలో నాయకులు కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు సిరపరపు రంగారావు, చిర్ల పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దు

తణుకు అర్బన్: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎన్జీవోస్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీరాజ్ అన్నారు. తణుకు జయంతి కాలనీలో మంగళవారం బాల్య వివాహాలతో నష్టాలు, కీటక జనిత వ్యాధుల నివారణ, చిన్నారులకు ఇమ్యూనైజేషన్ వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది, ఉమెన్ ప్రొటెక్షన్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దని కోరారు. దోమ కాటు కారణంగా వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు, హెల్త్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సర్పంచ్‌ల వేడుకలు

పెంటపాడు: సర్పంచ్‌లుగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా పలు గ్రామాల్లో పంచాయతీ సర్పంచ్‌లు, బోర్డు సభ్యులు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పాలకవర్గ సమావేశాలు నిర్వహించుకొని పలు అభివృద్ధి విషయాలు చర్చించారు. రావిపాడు గ్రామంలో సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు పెన్నాడ సూరిబాబు, బోడపాడు గ్రామంలో సర్పంచ్ గేదల శివకుమార్,పెంటపాడులో సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ తదితరులు సేవాకార్యక్రమాలు నిర్వహించి పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు.

కోడిపందేలపై దాడి

తాడేపల్లిగూడెం రూరల్: కోడిపందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు తన సిబ్బందితో దాడిచేసి, ఇరువురిని అరెస్టుచేసినట్లు రూరల్ ఎస్సై పీఎస్.వీరభద్రరావు తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాలుఇలా ఉన్నాయి. కడియద్ద గ్రామంలో కోడిపందేల శిబిరంపై దాడిచేసి, ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1500లు నగదు, రెండు కోడిపుంజులు, రెండు కోడికత్తులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఎస్సై వీరభద్రరావు తెలిపారు.

వంక రవీంద్రనాథ్‌కు అభినందనలు

తణుకు టౌన్: తణుకు పట్టణానికి చెందిన పారిశ్రామిక వేత్త, రాష్ట్ర ఎంఎస్ఎంఈ చైర్మన్ వంక రవీంద్రనాథ్ ఎమ్మెల్సీగా ఎంపిక కావడం పట్ల తణుకు పట్టణానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, లయన్స్ క్లబ్ నాయకులు, వివిధ సామాజిక వర్గాలకు సంఘాల నాయకులు కలసి పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. మంగళవారం తణుకు సజ్జాపురంలోని వంక రవీంద్రనాథ్ నివాసంలో ఎంపీపీ రుద్రా ధనరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణాదేవి, తణుకు మాజీ మున్సిపల్ చైర్మన్ డా.దొమ్మేటి వెంకట సుధాకర్, మాజీ ఏఎంసీ చైర్మన్ బసవ రామకృష్ణ, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ములగాల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వానపల్లి నగేష్, పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు చీర్ల శ్రీనివాస్, మారిశెట్టి శివ శంకర్, అత్తిలి ఏఎంసీ చైర్మన్ భరణి ప్రసాద్, లయన్స్ క్లబ్ నాయకులు గమిని రాజా, జవ్వాది తమ్మయ్య నాయుడు, వై నాగరాజకుమార్, వావిలాల సరళాదేవి, వెంకట రమేష్, పీ నాగభూషణం, పీవీ రమణ, బీ లక్ష్మీనారాయణ, రవి రిజ


ఎమ్మెల్సీగా ఎంపికైన వంక రవీంద్రనాథ్‌ను అభినందిస్తున్న నియోజకవర్గ కాపు సంఘం నాయకులు

నాల్డ్, నియోజకవర్గ కాపు సంఘం అధ్యక్షుడు అడ్డాల అనంత బాబు, తణుకు పట్టణ అధ్యక్షుడు వంటిద్దు ఈశ్వర ప్రసాద్, తోట ఏసు, గాజుల కాశీ, పోతుల సోమేశ్వరరావు, గోపిరెడ్డి చిన్నారావు, వేమన శ్రీనివాసు, దువ్వ గ్రామ సర్పంచ్ అడ్డా బాబు, మండల రైతు అధ్యక్షుడు డీవీ కృష్ణంరాజులతో పాటు జిల్లాలలోని వివిధ ప్రాంతాలకు చెందిన లయన్స్ క్లబ్ సభ్యులు, కాపు సంఘాల నాయకులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఎమ్మెల్సీగా వంక రవీంద్రనాథ్‌ను ఎంపిక చేయడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు తణుకులో జాబ్ మేళా

తణుకు టౌన్: ఈనెల 23వ తేదీన తణుకులోని శ్రీ చిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.ఎస్ వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తణుకులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తునికి చెందిన దక్కన్ ఫైన్ కెమికల్స్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు 2016- 2022 మధ్య కాలంలో కెమిస్ట్రీ సబ్జెక్ట్‌తో డిగ్రీ, పీజీ పూర్తి చేసిన పురుష అభ్యర్థులు హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు జేకేసీ కోఆర్డినేటర్ సీహెచ్ ఏడుకొండలు సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఇరగవరం: ప్రభుత్వ సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం టి పుష్పవతి తెలిపారు. మండలంలోని యర్రాయి చెరువు గ్రామంలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వైఎస్సార్ కాంతి పథకాన్ని ఆమె పరిశీలించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మధ్యాహ్నం భోజనం పథకం అమలవుతుందన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఎంతో చక్కగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మెనూ ప్రకారం భోజనం ఏర్పాట్లు చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. మధ్యాహ్నం భోజనం ఎలా అమలు అవుతుంది అనేది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

పెంటపాడు: ప్రకృతి వ్యవసాయ అభివృద్ధిలో భాగంగా రైతులకు మంగళవారం మీనవిల్లూరు గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి కె. పార్థసారధి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ గూడెం కోఆర్డినేటర్ గద్దే వెంకటరత్నం మాట్లాడుతూ వరిపై వచ్చే తెగుళ్లకు అగ్నేయాస్త్రం, బయోకల్చర్ ఎంతో ఉపయోగమన్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. మండల వ్యవసాయాధికారి పార్థసారధి మాట్లాడుతూ రసాయన ఎరువుల వల్ల భూమి సారం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ బీసీ సంఘ నాయకులు చింతపల్లి శ్రీనివాస్, కోరిమిల్లి సొసైటీ త్రిసభ్యకమిటీ సభ్యులు కొండ్రెడ్డి సత్యనారాయణ, గూడెం మాస్టర్ ట్రైనర్ రాధిక, పెంటపాడు మండల ఇన్‌చార్జి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

తణుకు టౌన్: నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా తణుకు మండలంలో వారానికి 50 నుంచి 75 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని మండల గృహ నిర్మాణ ప్రత్యేక అధికారి పీ శ్రీనివాసరావు కోరారు. మంగళవారం తణుకు మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉగాది నాటికి మండలంలో పూర్తి చేయాల్సిన ఇళ్ల నిర్మాణంపై లక్ష్యాలను నిర్ధారించాలని కోరారు. ఇళ్ల నిర్మాణంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతా ప్రమాణాలు తగ్గకుండా చూడాలని కోరారు. ఎంపీడీవో టీఎస్ మూర్తి, హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు, క్లస్టర్ అధికారులు పాల్గొన్నారు.

శ్రీశ్రీ రచనలు సమాజానికి మార్గదర్శకం

తాడేపల్లిగూడెం: శ్రీశ్రీ రచనలు, ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శమని సీపీఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు చింతకాయల బాబూరావు అన్నారు. రెడ్‌బుక్‌డేను పురస్కరించుకొని మంగళవారం పెంటపాడు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బాబూరావు మాట్లాడుతూ శ్రీశ్రీ కవితలు ఉత్సాహాన్ని కలిగిస్తూ, కళ్లకు కట్టినట్టుగా ఉండేవన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ జిల్లా నాయకులు సిరపరపు రంగారావు, బంకురు నాగేశ్వరరావు, అల్లు సుబ్బారావు, కర్రి సాయిరెడ్డి, తేతలి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని ఇటుకుల గుంట గ్రామంలో మంగళవారం రెడ్ బుక్ డే కార్యక్రమం నిర్వహించారు. సీపీఎం మండల నాయకులు కండెల్లి సోమరాజు, పాలుపూరి సత్యవతి, గోపాల వెంకట్రావు, కండెల్లి రమేష్‌బాబు, మాగంటి రమణలక్ష్మి, మల్లిపూడి సీతామహాలక్ష్మి, కొండపల్లి శిరీష తదితరులు పాల్గొన్నారు.

తణుకు: పుస్తకాలు ప్రపంచ చరిత్రను మార్చిన విషయం మరువరాదని దారిదీపం సంపాదకులు డీవీవీఎస్ వర్మ అన్నారు. మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ చంద్రబాబు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో అనేక రుగ్మతలు


ఉద్యానవర్సిటీ విద్యార్థులతో ఎస్ఈబీ అదనపు ఎస్పీ ఏటీవి.రవికుమార్, వీసీ టి.జానకీరామ్

తాడేపల్లిగూడెం: ప్రభుత్వ లక్ష్యం మేరకు డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ సాకారానికి విద్యార్థులు కృషి చేయాలని ఎస్ఈబీ అదనపు ఎస్పీ ఏటీవి.రవి కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉద్యానవర్సిటీ విద్యార్థులకు ఈ మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భవిష్యత్ ఆశాజనకంగా ఉంటుందని, మత్తు మందులకు ప్రభావం చెందితే జీవితాలు నాశనమై భవిష్యత్ బుగ్గిపాలవుతుందని, ఈ విషయాన్ని గుర్తెరిగి విద్యార్థులు మసలు కోవాలన్నారు. డ్రగ్స్ నియంత్రణలో విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలన్నారు. ఉద్యానవర్సిటీ వీసీ టి.జానకీరామ్ మాట్లాడుతూ దేశభవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. డ్రగ్స్ వంటి అలవాట్లు యువతను నిర్వీర్యం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం ఎస్ఈబీ సీఐ బి.సత్యనారాయణ ,సి.భార్గవ, వర్సిటీ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి చింతపల్లిలో రక్షణ సువార్త సభలు

పెంటపాడు: మండలం చింతపల్లి జెకర్యాప్రార్థనామందిరం ఆధ్వర్యంలో ఈనెల 22, 23 తేదీల్లో రక్షణసువార్త సభలు నిర్వహించనున్నట్లు పాస్టర్ సాల్మన్ ఆర్ మల్లిపూడి ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన రెవ. ఫ్లెచర్ బి. అగస్టీన్, కాకినాడకు చెందిన రెవ. ఆమెన్ శామ్యూల్‌లు ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తలుగా దేవుని సువార్త బోధిస్తారన్నారు. పాస్టర్ విజయ్‌కుమార్, అనుషా ప్రిస్కిల్లలు దేవుని కీర్తనలు ఆలపిస్తారన్నారు. ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుంచి నిర్వహించే ఈ సభలను పరిసర గ్రామాల విశ్వాసులు విజయవంతం చేయాలని పాస్టర్ సాల్మన్ తెలిపారు.

వైభవంగా భద్రావతి సమేత భావనారుషి స్వామి మహోత్సవాలు


మంచిలిలో శ్రీభద్రావతి సమేత భావనారుషి స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

అత్తిలి: మంచిలి గ్రామంలో వేంచేసియున్న శ్రీభద్రావతి సమేత భావనారుషి స్వామి వారి వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. మేళతాళాలతో స్వామివారి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయం వద్ద అఖండ అన్నసమారాధన జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. పద్మశాలి సంఘం, గ్రామస్థుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

పెంటపాడు: మాతృభాషా ఔనత్యాన్ని కవులు, రచయితలతో పాటు, విద్యార్థులు దశదిశలు చాటాలని జిల్లా రచయితల సంఘ అధ్యక్షుడు, తూర్పుగోదావరి జిల్లా రిజిస్టర్, సాహిత్యకారులు డా.లంకా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పెంటపాడు డీఆర్ గోయంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్యాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జాతీయ స్థాయిలో జరిగిన సెమినార్‌కు అనంతపురం, తిరుపతి, ఖమ్మం, కాకినాడ తదితర రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన డిగ్రీ, పీజీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే వెంకట్రాయపురం పాఠశాలలో మాతృ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రామాయణం శ్రీనివాస్, పేరెంట్స్ కృష్ణవేణి, లలిత, ప్రశాంతి, అమ్ములు, రామదుర్గ, జ్యోతి, సాయి, వాణి, పాల్గొన్నారు.

తణుకు అర్బన్: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని తణుకు జెడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కోట ప్రసాద్ మాట్లాడుతూ పరభాషలు ఎన్ని నేర్చుకున్నా మాతృభాషను ఎవ్వరూ మరువరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయులు నంబూరి జానకి, ఉపాధ్యాయులు జీజీ ప్రభువరం, లక్ష్మీసూర్యకాంతం, విద్యార్థులు పాల్గొన్నారు.

అత్తిలిలో : అమ్మభాషను మించిన మధురమైన భాష ప్రపంచాన లేదని, మాతృభాషను గౌరవిస్తే, అమ్మను గౌరవించినట్లేనని ప్రముఖ తెలుగు పండితురాలు, తణుకు జడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని లక్ష్మీకాంతం అన్నారు. అత్తిలి మండలం బల్లిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వైఎస్సార్‌సీఎం దత్ అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా లక్ష్మీకాంతం మాట్లాడుతూ మాతృభాషలో ప్రావీణ్యతను పొందితే సర్వభాషలు సులభంగా నేర్చుకోవచ్చన్నారు. మాతృభాషపై పట్టు సాధించాల్సిన ఆవశ్యకతను పాటల రూపంలో వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైఎస్సార్‌సీఎం దత్ మాట్లాడుతూ ఇటువంటి దినోత్సవాలు జరపడం ద్వారా విద్యార్థులలో మాతృభాష పట్ల మమకారం, గౌరవం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఆకుల మురళీకృష్ణ, ఉపాధ్యాయులు ఎస్ పురుషోత్తం, పి శ్రీనివాస్, ఎన్ మాధవరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

గూడెంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలి

తాడేపల్లిగూడెం అర్బన్: తాడేపల్లిగూడెంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చే యాలని కోరుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి అన్నపూర్ణదేవియాదవ్‌కు బీజేపీ నాయకురాలు బోగిరెడ్డి ఆది లక్ష్మి వినతిపత్రాన్ని అందచేసినట్లు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా బోగిరెడ్డి మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసినట్లయితే పేద విద్యార్థులకు ఉన్నతస్థాయి ప్రమాణాలతో ఉచితంగా విద్యను అందజేస్తారన్నారు. దీంతో పట్టణ పరిసర ప్రాంతాల పేదలకు ఎంతో ఉపకయోగకరంగా ఉంటుందని తెలిపారు.

28న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

తాడేపల్లిగూడెం అర్బన్: ఆత్మబంధువులం సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన మాగంటి కల్యాణ మండపంలో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారన శిబిరాన్ని శిర్వహిస్తున్నట్లు సంఘ కార్యదర్శి సీతాళ ఉషాకిరణ్ మంగళవారం తెలిపారు. ఈ శిబిరం హైదరాబాద్‌కు చెందిన గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

మరుగుదొడ్లు ధ్వంసం

తణుకు: స్థానిక చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో కొందరు ఆకతాయిలు మరుగుదొడ్లు ధ్వంసం చేశారు. సోమవారం రాత్రి సమయంలో కళాశాల ఆవరణలోకి చొరబడిన ఆకతాయిలు మరుగుదొడ్లు ధ్వంసం చేసి కుళాయిలను ఎత్తుకెళ్లారు. మరోవైపు వెనుకవైపు ప్రహారీ గోడను పగలగొట్టి రాత్రి సమయాల్లో ఆకతాయిలు మద్యం సేవిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ప్రిన్సి పాల్ డా. ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు.

పాస్ పోర్టు పోయినది

షేక్ అబిద్ అలీ S/o అహ్మద్ హుస్సేన్ షేక్ అను నేను 18.01.2023న తణుకు లక్ష్మీ థియేటర్ వెనుక విధి నుండి, బొమ్మల విధి డోర్.నెం.34-18-6 లోకి ఇల్లు మారుతుండగా నా ఒరిజినల్ పాస్ పోర్ట్ (నెం.N3099324) పోయినది. దొరికిన వారు ఈ ఫోన్ నెంబర్ కి తెలుపగలరు. 9603922962

ప్రకటన

East Godavari Dist Nidadavole Sub Division Chikkala Gramapanchayati S.No.107/1 Sub Division R.S.No.1071-2-C From 1-58 Cents. 0.50 Cents Boundries: East: Land of Jakku Madhavi, South : Road, West: Land of my Self, North : Land of Jakku Subba Rao Land.

పి.వేణు గోపాల చౌదరి అడ్వకేటు, తాడేపల్లిగూడెం సెల్ నెం.9348960767

ప్రకటన

East Godavari District, Chagallu Mandal, Chagallu Gramam, Kovvur sub Register Office 10th Ward Door No. 10-150 RCC Building 140 Square Yards Bounded By: East: Compound wall my self, South: Road, West: House belongs to Shaik Pali munnisa, North: In this Property Second Party land.

పి.వేణు గోపాల చౌదరి అడ్వకేటు, తాడేపల్లిగూడెం సెల్ నెం.93489 60767

కడియద్దలో ఫ్యామిలీ ఫిజీషియన్

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని కడియద్ద గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రామన్నగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్‌కుమార్, 104 వైద్యుడు పవన్‌వర్మలు 136మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. అలాగే, అంగన్‌వాడీ చిన్నారులకు, ఇంటి వద్ద వైద్యం పొందుతున్న వారికి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి టీవీ.సత్యనారాయణ, క్లస్టర్ హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పీలు దివ్య, విజయ, ఏఎన్‌ఎం రోషన్ బేగం, ఆశాలు పాల్గొన్నారు.

పెంటపాడులో: వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో భాగంగా మంగళవారం ముదునూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని బోడపాడు గ్రామంలో రోగులకు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు చేసారు. డాక్టర్ పూజి త ఆధ్వర్యంలో బెడ్‌పై కదలలేని స్థితిలో ఉన్న వారు, అంగన్‌వాడీ చిన్నారులు, గ్రామంలో వృద్ధులు, మహిళలు, దీర్ఘకాలిక రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. సర్పంచ్ గేదల శివకుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 104 సిబ్బంది, ముదునూరు ఆరోగ్యసిబ్బంది, ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు,


తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో వృద్ధులకు వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం


బోడపాడు పంచాయతీ కార్యాలయం వద్ద ఆరోగ్య పరీక్షల్లో పాల్గొన్న వైద్యసిబ్బంది